TELTEL/2023/87917

# జనం వెలుగు

www.janamvelugu.com, janamvelugu2023@gmail.com
అనునిత్యం అక్షరసత్యం

విలేఖర్లు కావలెను
జనం వెలుగు న్యూస్ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలనుండి జిల్లా మరియు మండల విలేఖరులు కావలెను
ఆసక్తి కలవారు వెంటనే సంప్రదించండి
9603322119

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 02 | సంచిక : 347 | శుక్రవారం 07 - 03 - 2025 | ఎడిటర్ : సీతార్ల సురేష్ | పేజీలు : 8 | వెల : 6 /-

# చేయి జారిన సిట్టింగ్ సీటు



**జనంవెలుగు, హైదరాబాద్:–** కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిగ్ షాక్ తగిలింది తాజాగా జరిగిన మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ తుడిచిపెట్టుకు పోయింది. అందులో సిట్టింగ్ స్థానం కోల్పోవడం రేవంత్ సీటుకు ఎసరు తెచ్చేలా ఉంది. దేశ వ్యాప్తంగానే కాకుండా తెలంగాణలో కూడా రేవంత్ రెడ్డి సర్కారు పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తోన్న ప్రజలు మాత్రం కాంగ్రెస్ పార్టీని నమ్మడం లేదు. తాజాగా జరిగిన మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో ఒక్కంటే ఒక్క సీటు కూడా అధికార పార్టీ కైవసం చేసుకోలేక పోయింది. ఇక బీఆర్ఎస్ ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నా, ఆ పార్టీ ఓటర్లు కాంగ్రెస్ పార్టీని నమ్మడం లేదనే విషయం స్పష్టమైంది. ఇక తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతిష్మాత్మకం తీసుకున్న ఈ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్స్, ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీని ఛీ కొట్టారనే చెప్పాలి. ఉమ్మడి కరీంనగర్–ఆదిలాబాద్–నిజామాబాద్–మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. ఈ స్థానాన్ని భారతీయ జనతా పార్టీ దక్కించుకుంది. కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిపై బీజేపీ అభ్యర్థి విజయ బావుటా ఎగరేసారు. ఇది అధికార కాంగ్రెస్ పార్టీ సిట్టింగ్ సీటు కావడంతో విమర్శలు ఎదుర్కుంటోంది. ఆరేళ్ల క్రితం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నెగ్గిన కాంగ్రెస్‌కు ఇప్పుడు అధికారంలో ఉన్నా ఎదురుదెబ్బ తగిలింది. సిటింగ్ స్థానం కావడం రాష్ట్రంలో పార్టీ అధికారంలో ఉన్నందున తప్పనిసరిగా గెలిచి తీరాలని అధిష్ఠానం పీసీసీకి, మంత్రులకు, ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేసినా చివరికి ఓటమి తప్పలేదు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, ఉద్యోగాల భర్తీ వంటి అంశాలను పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు ఓటర్ల దగ్గరకు వెళ్లి చెప్పినా ఫలితం లేక పోయింది. దీంతో సీఎం రేవంత్ కు కష్టకాలం మొదలైందనే చెప్పాలి. దీంతో ఆయనపై అసమ్మతి నేతలు ఒక్కొక్కరుగా తిరుగుబాటు చేయడానికి రెడీగా ఉన్నారు. ఇప్పటికే పక్క పార్టీ నుంచి వచ్చిన ప్యారషూట్ నేత అయిన రేవంత్ కు సీఎం కట్టబెట్టడం పై పార్టీని ఎంతో కాలంగా నమ్ముకున్న నేతలకు మింగుడు పడటం లేదు. అయితే అధిష్ఠానం వద్ద రేవంత్ రెడ్డి పలుకుబడి ఉండటం వలన ఏమి అనలేకపోయారు. అయితే పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు 14 నెలల తర్వాత జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికారంలో ఉండి కాంగ్రెస్ పార్టీ బొక్క బోర్లా పడటంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కౌంట్ డౌన్ మొదలైందనే కామెంట్స్ రాజకీయంగా వినబడుతున్నాయి.

# కాంగ్రెస్ లో చిచ్చు పెట్టేసిన మల్లన్న



**జనంవెలుగు, హైదరాబాద్, మార్చి 6:–** తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో బీసీ నేతల ఆరోపణలు క్రమంగా పెరుగుతున్నాయి. పార్టీ నుంచి సస్పెండ్ అయిన తీన్మార్ మల్లన్న ప్రెస్ మీట్ పెట్టి సంచలన ఆరోపణలు చేశారు. తనను కాంగ్రెస్ నుంచి పంపించడం ద్వారా బీసీ ఉద్యమం ఆగిపోతుందని రేవంత్ రెడ్డి భావిస్తున్నారని అన్నారు. ఇప్పుడు వచ్చిన బీసీ ఉద్యమం మామూలుది కాదని స్పష్టం చేశారు. కులగణన తప్పుల తడక అని తాను నిరూపిస్తాన్నారు. సర్వే విషయంలో ముఖ్యమంత్రికే చిత్తశుద్ధి లేదని విమర్శించారు. అగ్రకులాలను ఎక్కువ చేసి చూపించారని ఆరోపించారు. సీఎం కుర్చీకి పునాది వేసింది తానేనన్నారు. మహబూబ్ నగర్‌లో వంశీచంద్ రెడ్డి ఓటమికి రేవంత్ కారణమని కూడా ఆరోపించారు. మల్లన్న ఆరోపణలపై మరో సీనియర్ నేత మధుయాష్కీ స్పందించారు. రేవంత్ రెడ్డికి తీన్మార్ మల్లన్న సన్నిహితుడన్నారు. ఆయన ఆరోపణలపై రేవంత్, పీసీసీ చీఫ్ వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీలో రెడ్లు, అగ్రకులాల వాళ్లు ఎలాంటి క్రమశిక్షణ ఉల్లంఘన పనులు చేసినా చర్యలు తీసుకోరని కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడు చిన్నారెడ్డే క్రమశిక్షణ తప్పాడన్నారు. సొంత పార్టీ ఎమ్మెల్యే మేఘా రెడ్డిపై బహిరంగంగా ఆరోపణలు చేశాడు.. మరి క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడిపై క్రమశిక్షణ చర్యలు ఉండవా అని ప్రశ్నించారు. కులగణన మీద బీసీ నాయకులతో రేవంత్ రెడ్డి మీటింగ్ పెడితే దానికి జానారెడ్డిని, కేశవరావును పిలిచారు కానీ బీసీ నాయకుడినైనా తనను మాత్రం పిలవలేదన్నారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తన ఓటమికి సీఎం రేవంత్ రెడ్డి కారణం అంటూ చేసిన వ్యాఖ్యలను వంశీచంద్ రెడ్డి ఖండించారు. మహబూబ్‌నగర్ నుంచి ఎంపీగా పోటీ చేయాలన్నది అధిష్ఠానం నిర్ణయమని తన గెలుపు కోసం సీఎం రేవంత్ రెడ్డి ఎంతో శ్రమించారన్నారు. బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాల్లో భాగంగానే మహబూబ్ నగర్‌లో బీజేపీ గెలిచిందని అన్నారు. కేసీఆర్ లాంటి నేతలు ఎంపీగా పని చేసిన మహబూబ్‌నగర్ సిట్టింగ్ సీట్లో బీఆర్ఎస్ డిపాజిట్ కోల్పోయి బీజేపీకి మద్దతు ఇవ్వడం వల్లనే తాను ఓడిపోయానన్నారు. తీన్మార్ మల్లన్న తనపై చేసిన ఆరోపణలను జానారెడ్డి ఖండించారు. కులగణన అంశంలో తన పాత్ర లేదని, మల్లన్న గాలి మాటలు మాట్లాడితే కుదరదన్నారు. తనను ఎవరు తిట్టినా పట్టించుకోనని. ప్రత్యేక్ష రాజకీయాలకు తాను దూరమన్నారు. సలహాలు అడిగితే ఇస్తానని తెలిపారు. పరిపాలన చేసే వారు సైతం ఆడిగితేనే సలహాలు, సూచనలు ఇస్తానని అన్నారు. మొత్తంగా తీన్మార్ మల్లన్న రేవంత్, కాంగ్రెస్ పార్టీపై చేసిన ఆరోపణలు కలకలం రేపాయి. ఈ వేడి మరికొద్ది రోజులు కొనసాగే అవకాశం ఉంది.

# గులాబీ నుంచి ఎవరు




**జనంవెలుగు, హైదరాబాద్, మార్చి 6:–** తెలంగాణ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ షురూ అయింది. మార్చి 29 నాటికి మండలిలో ఐదు స్థానాలు ఖాళీ కాబోతున్నాయి. వీరిలో మహమూద్ అలీ,ఎగ్గె మల్లేశం, సత్యవతి రాథోడ్, శేరి సుభాష్‌రెడ్డి, మీర్జా రియాజుల్ హాసన్ ఉన్నారు. ఈ స్థానాలను భర్తీ చేసేందుకు మార్చి 20వ తేదీన పోలింగ్ ప్రక్రియ నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ రావటంతో... అధికార పార్టీనే కాదు ప్రతిపక్ష బీఆర్ఎస్ కూడా సిద్ధమవుతోంది.ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. సంఖ్యా బలం పరంగా చూస్తే... వారికే మెజార్టీ సీట్లు దక్కనున్నాయి. ఇక ప్రతిపక్ష స్థానంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీకి ఒక్క సీటు దక్కే అవకాశం ఉంది. రాష్ట్రంలో మొత్తం 119 అసెంబ్లీ స్థానాలు ఉండగా ఒక్క స్థానానికి 28 మంది సభ్యులను ప్రతిపాదికన తీసుకునే అవకాశం ఉంది. అయితే ఓటింగ్ లో పాల్గొనే వారి సంఖ్యను బటి ఇది మారవచ్చు. అయితే సంఖ్యా బలం ప్రకారం చూస్తే బీఆర్ఎస్ తరపున 38 మంది ఎమ్మెల్యేలు గెలిచారు. అయితే వీరిలో 10 మంది పార్టీ మారారు. ప్రస్తుతం వీరి బలం 28గా ఉంది. వీరి సంఖ్య ప్రకారం.. వీరి ఖాతాలోకి ఒక ఎమ్మెల్సీ సీటు వచ్చే అవకాశం ఉంది. మరో సీటు కోసం అభ్యర్థిని నిలబెడుతుందా..? లేదా అనేది పార్టీ నిర్ణయించే అవకాశం ఉంది. దీనిపై త్వరలోనే క్లారిటీ రానుంది.బీఆర్ఎస్ ఖాతాలోకి తప్పకుండా ఒక్క ఎమ్మెల్సీ సీటు రానుంది. అయితే ఈ సీటు కోసం పలువురు నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందుకు సామాజిక సమీకరణాలతో పాటు సీనియార్టీ, విధేయత వంటి అంశాలను తెరపైకి తీసుకువస్తున్నారు. ప్రస్తుతం రిటైర్ అవుతున్న మహ్మముద్ అలీ, సత్యవతి రాథోడ్, శేరి సుభాష్ రెడ్డి మరోసారి ఛాన్స్ ఇవ్వాలని కోరుతున్నారు. ఇటీవలనే సత్యవతి రాథోడ్ ను విప్ గా నియమించారు. అయితే మరోసారి తనకు అవకాశం పక్కా అని ధీమా వ్యక్తం చేస్తున్నారు.వీరే కాకుండా బీఎస్పీ నుంచి చేరిన ఆర్ఎస్పీ ప్రవీణ్ కుమార్ కూడా రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనటంతో పాటు ప్రభుత్వం పోరాడుతున్నారు. ఇక గత ప్రభుత్వంలో గవర్నర్ కోటాలో దాసోజు శ్రవణ్ పేరును ఖరారు చేసినప్పటికీ.. నాటి గవర్నర్ ఆమోదముద్ర వేయలేదు. దీంతో దాసోజు శ్రవణ్ కు తీవ్ర నిరాశ మిగిలింది.న్యాయ పోరాటం చేసినప్పటికీ ఫలితం దక్కలేదు. అయితే ఈసారి తనకు అవకాశం ఇవ్వాలని పార్టీ అధినేతను కోరుతున్నారంట..!ఇక మరికొంత మంది నేతలు కూడా ఎమ్మెల్సీ సీటును ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయంలో పార్టీ అధినేత కేసీఆర్ ఆలోచన ఏ విధంగా ఉండబోతుందనేది ఆసక్తికరంగా మారింది. ఇదే నెలలో పోలింగ్ ప్రక్రియ ఉండటంతో%ా%. త్వరలోనే పార్టీ తరుపున పోటీ చేసే అభ్యర్థిని ఖరారు చేసే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ నేత జగ్గారెడ్డి



**జనంవెలుగు, హైదరాబాద్ మార్చి 6:–** తాను ఎమ్మెల్సీ అడగటం లేదని, తాను అడగనని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ నేత జగ్గారెడ్డి స్పష్టం చేశారు. తనకు పార్టీ ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ ఇచ్చిందని, పోటీ చేసినా పరిస్థితులు అనుకూలించక ఓడిపోయాయని, మూడు సార్లు ఎమ్మెల్యేగా ఉన్నానని ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ పదవి కావాలని పదేపదే అడిగే గుణం తనది కాదని ఆయన తెలిపారు. గురువారం ఆయన ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ ఈ విషయంలో మీడియా మిత్రులు ఎవరూ కూడా ఎమ్మెల్సీ విషయంలో ఊహాగానాల వార్తలు రాయొద్దని ఆయన సూచించారు. 2017 లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సభ ఏర్పాట్ల గురించి ఆయన దృష్టికి తీసుకెళ్లాలని, ఆరు నెలల నుంచి ఢిల్లీకి వెళ్లి రాహుల్‌కు చెప్పాలని అనుకుంటున్నట్లు ఆయన స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ సభ ఏర్పాట్లు, ఎలాంటి పరిస్థితుల్లో ఆ సభ ఏర్పాట్లు చేశానో రాహుల్‌కు స్వయంగా చెప్పాలని ఢిల్లీకి వెళుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఢిల్లీకి వెళ్లిన తర్వాత రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దొరికితే ఆయనతో మాట్లాడుతానని ఆయన స్పష్టం చేశారు.

# టాస్క్ సంస్థకు నీతి ఆయోగ్ ప్రశంసలు

**బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన టాస్క్‌కు నీతి ఆయోగ్ ప్రశంసలు కురిపించడం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హర్షం**



**జనంవెలుగు, హైదరాబాద్:–** తెలంగాణ యువతకు మరియు విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని మేము చేసిన కృషికి ఇది గుర్తింపు. కేటీఆర్ భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ప్రభుత్వం ప్రారంభించిన తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్)కు నీతి ఆయోగ్ ప్రశంసలు దక్కాయి. ఈ సందర్భంలో నీతి ఆయోగ్ ప్రశంసలు తెలంగాణ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మా ప్రభుత్వం చేసిన కృషికి నిదర్శనమని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. సోషల్ మీడియాలో నీతి ఆయోగ్ నివేదిక గురించి ప్రస్తావిస్తూ, టాస్క్ ద్వారా తెలంగాణ యువతకు మరియు విద్యార్థులకు కలిగిన ప్రయోజనాలను కేటీఆర్ గుర్తు చేశారు. 2014లో తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ గారి మార్గదర్శనంలో టాస్క్‌ను ప్రారంభించి, అనేక విజయాలు సాధించిందని కేటీఆర్ తెలిపారు. ముఖ్యంగా, టాస్క్ ద్వారా పారిశ్రామిక వర్గాలు, విద్యారంగం మరియు ప్రభుత్వాలను కలుపుతూ, నాణ్యమైన మానవ వనరుల తయారీకి, శిక్షణకు టాస్క్ ఎంతగానో ఉపయోగపడిందని ఆయన అన్నారు. టాస్క్ సాధించిన విజయాలను నీతి ఆయోగ్ తన నివేదికలో ప్రత్యేకంగా ప్రస్తావించడం పట్ల కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఇది గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ యువత కోసం స్కిల్లింగ్ రంగంలో చేసిన సేవకు దక్కిన గుర్తింపని ఆయన అభివర్ణించారు. గత పది సంవత్సరాలలో టాస్క్ సంస్థ అనేక గొప్ప విజయాలు సాధించిందని కేటీఆర్ పేర్కొన్నారు. ముఖ్యంగా, 761 కాలేజీలలోని విద్యార్థులకు శిక్షణ ఇచ్చిందని, 9 లక్షల 84 వేల మంది విద్యార్థులకు మరియు 18,650 మంది ఫ్యాకల్టీకి శిక్షణ అందించిందని ఆయన గుర్తు చేశారు. సుమారు 80 పారిశ్రామిక సంస్థలతో భాగస్వామ్యాలు ఏర్పాటు చేసుకుని, 35 వేల మందికి పైగా విద్యార్థులకు మరియు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిందని కేటీఆర్ తెలియజేశారు. నైపుణ్యవంతమైన తెలంగాణను ఏర్పాటు చేసే దిశగా టాస్క్ సంస్థ ఆవిర్భావం మరియు దాని పనితీరు ఒక గొప్ప మైలురాయిగా నిలిచిపోతుందని ఆయన అన్నారు. నీతి ఆయోగ్ తన నివేదికలో టాస్క్ యొక్క పనితీరును గొప్పగా ప్రశంసించింది. స్కిల్లింగ్ రంగంలో అందరికీ అవకాశాలు అందేలా, విద్యార్థులకు ఉద్యోగాలు అందేలా, నైపుణ్యం కల్పించేలా టాస్క్ గొప్పగా పని చేసిందని నివేదికలో తెలియజేసింది. ముఖ్యంగా, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి టాస్క్ సంస్థ ద్వారా ఎంతగానో లబ్ధి చేకూరిందని పేర్కొంది. పారిశ్రామిక వర్గాల అవసరాలకు అనుగుణంగా టాస్క్ ఇచ్చిన శిక్షణ వల్ల విద్యార్థులు మరియు యువత ఉపాధి అవకాశాలను సులభంగా పొందగలిగారని, టాస్క్ యొక్క పనితీరును నీతి ఆయోగ్ అభినందించింది.

# ఆర్మూర్ లో బిజెపి విజయోత్సవ సంబరాలు

**జనం వెలుగు, ఆర్మూర్:–** పట్ట భద్రుల ఎంఎల్సి ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి ఘనవిజయం సాధించినందుకు, ఆర్మూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గురువా రం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో విజయ ఉత్సవ సంబరాలను జరుపు కున్నారు. మెదక్–ఆదిలాబాద్–నిజామాబాద్–కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి అంజిరెడ్డి ఘన విజయం సాధించడం జరిగింది. ఆర్మూర్ ఎంఎల్ఏ పైడి రాకేష్ రెడ్డి, పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్, కేంద్ర పసుపు బోర్డ్ చైర్మన్ పల్లె గంగారెడ్డిల ఆదేశానుసారం ప్రతి కార్యకర్త పనిచేశారని వారందరికి జిల్లా బిజెపి అధికార ప్రతినిధి జెస్సు అనిల్ కుమార్ ప్రత్యేకంగా దన్యవాదాలను తెలియ జేశాడు. బిఆర్ఎస్ పార్టీ విషయానికొస్తే అభ్యర్థిని కూడా నిలబెట్టే పరిస్థితి లేదని ఆ పార్టీ గురించి మాట్లాడి టైం వేస్ట్ అని ఆయన విమర్శించాడు. కాంగ్రెస్ పార్టీ పట్టభద్రులను ప్రలోభ పెట్టడానికి ఎన్నో ప్రయత్నాలు చేసిన పట్టభద్రులు మాత్రం భారతీయ జనతా పార్టీని మాత్రమే విశ్వసించి ఓటు వేయడం జరిగిందని ఇక ఈ తెలంగాణ రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా భారతీయ జనతా పార్టీ విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశాడు. ప్రజలు, మేధావి వర్గం, రైతులు అన్ని వర్గాల ప్రజలు భారతీయ జనతా పార్టీ వైపే ఉన్నారని స్పష్టం అయిపోయిందని, 47 నియో జకవర్గాల ప్రజలు భారతీయ జనతా పార్టీకి ఓటు వేశారు ఉత్తర తెలంగాణ మొత్తం కాషాయ మయం అయిందని అర్థమవుతుందని ఇక రాబోయే ఎన్నికల్లో లోకల్ బాడీ ఎన్నికల్లో కానీ మున్సిపాలిటీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలుపు ఖాయమని ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశాడు. ఆర్మూర్ మున్సిపాలిటీలో 36 వార్డులలో భారతీయ జనతా పార్టీ గెలుస్తుందని మున్సిపాలిటీ కైవసం చేసుకోవడం జరుగుతుందని ఆయన అన్నాడు. ఈ



కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు భూపతి రెడ్డి, మాజి చైర్మన్ కంచెట్టి గంగాధర్, కిసాన్ మోర్చ నాయకుడు నూతుల శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఆకుల శీను, భయావత్ సాయి, జిల్లా అధికార ప్రతినిధి కలిగోట గంగాధర్, మాజీ పట్టణ అధ్యక్షులు ద్యాగ ఉదయ్ మాజీ రూరల్ అధ్యక్షులు రోహిత్ రెడ్డి, జాకీర్దర్ శీను, పాన్ శీను, గుగు లోత్ తిరుపతి నాయక్, ఖాందేష్ ప్రశాంత్, అల్జాపూర్ రాజేష్, ఎంజె రమేష్, కలిగోట ప్రశాంత్, ఉదయ్, కుంటాల గంగాధర్, చిన్నారెడ్డి, కుమార్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నాయకు సంబరాలు

**జనంవెలుగు, భీంగల్ :–** భీంగల్ మున్సిపాలిటీ పట్టణంలో గురువారం రోజున టీచర్స్ ఎమ్మెల్సీ, పట్టభద్రుల ఎమ్మెల్సీ రెండింటిలో భారతీయ జనతా పార్టీకి సంబంధించిన అభ్యర్థులు గెలుపొందిన సందర్భంలో భీంగల్ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానుద్దేశించి భీంగల్ మున్సిపల్ ఇంచార్జ్ ఆరే రవీందర్ మాట్లాడుతూ రెండు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘన విజయానికి కృషి చేసినటువంటి బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి మల్లికార్జున్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి మరియు ఇందూర్ ఎంపీ ధర్మపురి అరవింద్ కు ధన్యవాదాలు తెలుపుతూ మరి ఇట్టి విజయానికి భారతీయ జనతా పార్టీ మీద విశ్వాసం ఉంచి ఎన్నో కుట్రలు కుతంత్రాలను చేసిన అధికార పార్టీ నీ కాదని భారతీయ జనతా పార్టీ పైన నమ్మకమును ఉంచి పూర్తి విశ్వాసంతో ఓట్లు వేసినటువంటి ఉపాధ్యాయులకు మరియు పట్టభద్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు రానున్న రోజులలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అందరము సమిష్టిగా కృషి చేసి ఐకమత్యంతో ఎన్నికలను ఎదుర్కొని అధిక స్థానాలను గెలుపొందుతామని ధీమా వ్యక్తం చేస్తూ రానున్న రోజులలో తెలంగాణ రాష్ట్రంలో కాషాయ జెండా ఎగరేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కనికరం మధు రాష్ట్ర కౌన్సిల్ నెంబర్



యోగేశ్వర నరసయ్య, బీజేవైఎం అధ్యక్షులు కొట్టాల అశోక్, సీనియర్ నాయకులు బండారి లక్ష్మణ్ గౌడ్, నాగార్జున్ రెడ్డి, సంధ్య రాజు, పీరి గంగాధర్, ఉప్పల నవీన్, దయ్య ప్రవీణ్, బెజ్జోరా మహేందర్, తోపారం సురేందర్, జై గురు ప్రసాద్, బండారి నరేందర్ గౌడ్, నామాల వెంకటేష్, కాపు కుమ్మరి హరీష్, శ్రీనివాస్, డాక్టర్ నవీన్, బాబాపూర్ హకీం భాయ్ ,ఈశ్వర్ సాయి, శ్రవణ్ బుక్ స్టాల్ నవీన్, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్సి వర్గీకరణను ఎబిసిడిలుగా చేయండి

**జనం వెలుగు, బాల్కొండ:–** ఎస్సి వర్గీ కరణను 3 గ్రూపులుగా కాకుండా ఎబిసిడి అను 4 గ్రూపులుగా చేయండని ఎంఆర్ పిఎస్ జిల్లా అధ్యక్షుడు కనక ప్రమోద్ అన్నాడు. మండల కేంద్రమైన ముప్కాల్ లో గురువారం మాదిగ డప్పుల ప్రదర్శనను నిర్వహించడం జరిగింది. అనంతరం మా దిగలను ఉద్దేశించి ఆయన ప్రసంగించాడు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఎస్సి వర్గీకరణను స్వాగతిస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం చేసిన వర్గీకరణలో కొన్ని లోపాలున్నాయని వాటిని సవరించి శాస్త్రీయంగా అన్ని కులాలకు రిజర్వేషన్లను పంచాలని ఆయన డిమాండ్ చేశాడు. మా ఈ డిమాండ్ కు రాష్ట్ర ప్రభుత్వం తలొగ్గి మళ్ళీ జస్టిస్ షమిం అక్తర్ గడువును నెల రోజులు పెంచడం జరిగిందని, కాని మాదిగలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరాడు. జాతీయ నాయకుడు మంద కృష్ణ మాదిగ ఈ నెల 4 నుండి 10 వరకు కార్యాచరణ ఇవ్వడం జరిగిందని, దీనిని అందరు తప్పని సరిగా అమలు చేయాలని ఆయన పిలుపు నిచ్చాడు. మాదిగ ద్రోహులను గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపాడు. కాంగ్రెసు ప్రభుత్వం మాదిగలను మోసం చేసే యోచనలో ఉందని జస్టిస్ షమిం అక్తర్ మాదిగ ఉప కులాలకు ఇచ్చిన 9 శాతం రిజర్వేషన్లను న్యాయమేనని మాదిగలకు మోసం చేసే కుట్రకు తెరలేపిందని ఆయన ఆరోపించాడు. దీని కోసం కొంత మాదిగా ద్రోహులను చేరదీసి మాదిగల



మహాత్ముడైన మంద కృష్ణ మాదిగ మీద వాక్కులు, చివాక్కులు పేలేల ఒత్తిడి చేస్తున్నారని, కాంగ్రెసు ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో రాజకీయ సమాధి కట్టాలని ఆయన పిలుపునిచ్చాడు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ ముప్కాల్ మండల అధ్యక్షుడు గద్దల జగన్ మాదిగ, బరికుంట సాగర్ మాదిగ, రాజేశ్వర్ మాదిగ,ఉప్పల నరేష్ మాదిగ, దాసరి శేఖర్ మాదిగ, జల్ల సాయన్న మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# నారీ శక్తికి గర్వకారణం - సావిత్రి పట్నాల కి "నారి రత్న" అవార్డు

### మానవతా మూర్తిగా నిలిచిన సేవామయ జీవితం

**జనంవెలుగు, హైదరాబాద్:–** తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ సేవా మూర్తి సావిత్రి పట్నాల నారీ మణిగా తన జీవితాన్ని సేవా కార్యక్రమాలకు అంకితం చేశారు. పేద పిల్లలకు వస్త్ర దానం, అన్నదానం, పుస్తకాలు, నిత్యవసర సరుకులు, కూరగాయలు అందిస్తూ, ఎన్నో కుటుంబాలకు అండగా నిలిచారు. మానవ సేవతో పాటు గోమాత రక్షణ, మూగజీవరాశుల సంరక్షణ, పక్షులకు ధాన్యం, నీటి పంపిణీ చేయడం వంటి సేవా కార్యక్రమాల్లోనూ అపర







హితైషిగా పేరు తెచ్చుకున్నారు.

### "నారి రత్న" అవార్డుతో ఘనంగా సత్కారం

ఆమె త్యాగం, సమాజ సేవను గుర్తించి శ్రీ శ్రీ కళ వేదిక ఆధ్వర్యంలో "నారి రత్న" అవార్డును ప్రదానం చేయడం గర్వకారణంగా మారింది. మహిళా దినోత్సవం సందర్భంగా అందుకున్న ఈ పురస్కారం, ఆమె చేసిన గొప్ప సేవలకు తగిన గుర్తింపుగా నిలుస్తోంది. భవిష్యత్తులో మరెన్నో గౌరవాలు అందుకోవాలని ఆకాంక్ష సేవల పరంగా ఆదర్శంగా నిలిచిన సావిత్రి పట్నాల, దేశస్థాయిలో మరెన్నో అవార్డులు, గౌరవాలను అందుకోవాలని ఆశిద్దాం. ఆమె స్ఫూర్తితో మరెందరో మహిళలు ముందుకు రావాలని మనసారా కోరుకుంటూ, ఆమెకు హృదయపూర్వక అభినందనలు!

# మహిళలకు బస్సులు

**జనంవెలుగు, నల్గొండ, మార్చి 6:–** మహిళా దినోత్సవం సందర్భంగా రేవంత్ సర్కార్ మహిళలకు శుభవార్త చెప్పింది. ఉపాధి కల్పనలో భాగంగా మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులను కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ మేరకు మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులు కేటాయిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది.మొదటి విడతలో 150 మండల సమాఖ్యలకు 150 ఆర్టీసీ అద్దె బస్సులు ఇవ్వనుంది. ఆ తర్వాత మిగిలిన మండల సమాఖ్యలకు 450 ఆర్టీసీ అద్దె బస్సులను కేటాయిస్తామని ప్రభుత్వం తెలిపింది. ప్రతి నెల ఒక్కో బస్సుకు అద్దె రూపంలో రూ.77,220 చెల్లించనుంది ఆర్టీసీ.బస్సుల కొనుగోలు కోసం మహిళా సంఘాలకు బ్యాంకు గ్యారంటీ ఇవ్వనుంది ప్రభుత్వం. మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సులు నడవనుండటం దేశంలోనే తొలిసారి. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్చి 8వ తేదీన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ వేదికగా 50 బస్సులను లాంఛనంగా ప్రారంభించనున్నారు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్.మహిళా స్వయం సహాయక బృందాలతో బస్సులు కొనుగోలు చేయించి ఆర్టీసీకి అద్దెకు ఇచ్చేలా ఇప్పటికే ఒప్పందాలు కుదిరాయి. మొదటి విడతలో 50 అద్దె బస్సులకు సీఎం చేతుల మీదుగా జెండా ఊపి ప్రారంభించనున్నారు. కొనుగోలు చేసే బస్సులను అద్దెకు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## బాల్కొండలో బిజెపి సంబరాలు



**జనం వెలుగు, బాల్కొండ:–** మండల కేంద్రమైన బాల్కొండ పట్టణంలో గురువారం ఎంఎల్సి ఎన్నికలలో బిజెపి అభ్యర్థి మల్క కొమురయ్య, అంజిరెడ్డిలు విజయం సాధించినందుకు బిజెపి పార్టీ అధ్యక్షుడు అంబటి నవీన్ ఆద్వర్యంలో టపాసులు కాల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. బిజెపి అధ్యక్షుడు అంబటి నవీన్ మాట్లాడాడు. ఉత్తర తెలంగాణాలో ఆరు పార్లమెంటు స్థానాలు, 42 అసెంబ్లీ స్థానాలు, 217 మండలాలుగా ఉన్న ఎంఎల్సి స్థానాన్ని బిజెపి అభ్యర్థులు గెలుపొందడం జరిగిందని ఆయన అన్నాడు. కాంగ్రెసు పార్టీ ఓటు వేయి రుపాయలను పంపిణి చేసినప్పటికీ, ఎంఎల్సి ఎన్నికలలో ఓటమి చవిచూడక తప్పలేదని ఆయన అన్నాడు. గతంలో చేసిన ఆరు గ్యారంటీలను అమలు చేయలేక పోగా ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెసు పార్టీ విస్మరించడం వలన కాంగ్రెసు పార్టీకి ఎంఎల్సి ఎన్నికలలో బుద్ధి చెప్పారని ఆయన విమర్శించాడు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు నక్కల గణేష్, మీసాల చంద్రశేఖర్, కిసాన్ మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యుడు తోట చిన్నయ్య,మండల అధ్యక్షుడు ఆరేపల్లి నర్సయ్య, బిజెవైఎం అధ్యక్షుడు జక్కం శ్రీకాంత్, ఓబిసి మండల అధ్యక్షుడు కళ్ళెం సుధాకర్,బ్ఐటి సెల్ కన్వీనర్ కొత్తింటి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 9 న, పద్మశాలి మహసభను విజయ వంతం చేయండి



**జనం వెలుగు, ఆర్మూర్:** హైదరాబాద్ లోని నాంపల్లి సమీపంలో గల ఎగ్జిబ్యూషన్ మైదానంలో ఈ నెల 9 న నిర్వహించే పద్మశాలి మహసభను విజయ వంతం చేయాలని తెలంగాణాలోని వివిధ ప్రాంతాలలో గల పద్మశాలి బాందవులను టిజిఎండిసి చైర్మన్ ఈరవత్రి అనిల్ కోరాడు. హైదరాబాద్ లో నిర్వహించే పద్మశాలి రాష్ట్ర మహాసభకు రావాలని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని స్వయంగా కలిసి టిజిఎండిసి చైర్మన్ అనిల్ ఆహ్వానించడం జరిగింది.

## ఎంఎల్సి ఎన్నికలలో, ఓడి పోయిన ప్రజాస్వామ్యం



**జనం వెలుగు, ఆర్మూర్:–** కరీంనగర్ పట్ట భద్రుల ఎంఎల్సి ఎన్నికలలో ప్రజాస్వామ్యం ఓటమి పాలైందని బిఆర్ఎస్ ఎంఎల్సి కల్వకుంట్ల కవిత అన్నారు. కాంగ్రెసు, బిజెపి పార్టీలు బిసేతర అభ్యర్థులను బరిలోకి దింపగా పార్టీల పరంగా ఓట్లు చీలి బిసి అభ్యర్థి ఓటమి పాలైనాడని ఆమె అన్నారు. ఇద్దరు అగ్రవర్ణ అభ్యర్థులు రంగంలో ఉన్నప్పటికి బిసి అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు చాలా ఓట్లు వచ్చాయని ఆమె తెలిపారు. ఇకపోతే చట్ట సభలలో బిసిలకు రిజర్వేషన్లు తప్పనిసరిగా ఉండాలని, ఒకవేళ బిసిలకు రిజర్వేషన్లు ఉంటే అన్ని పార్టీలు బిసిలకే టిక్కెట్లు ఇచ్చేవని ఆమె అన్నారు. బిసిలకు విద్య, ఉద్యోగం, రాజకీయం అను మూడు బిల్లులను వేర్వేరుగా ప్రవేశ పెట్టాలని ఆమె డిమాండ్ చేశారు. ఒక వేల మూడు అంశాలను ఒకే బిల్లులో పెడితే న్యాయ వివాదం తలెత్తుతొందని ఆమె అన్నారు. జనభాలో 50 శాతానికి పైగా ఉన్న బిసిలకు సంబంధించిన అంశమైనందున రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకోవలసి ఉంటుందని ఆమె అన్నారు.

## జలాల్ పూర్ ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం



**జనం వెలుగు, బాల్కొండ:-** బాల్కొండ మండలంలోని జలాల్ పూర్ గ్రామంలో గురువారం కాంగ్రెసు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం చుట్టింది. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెసు ప్రభుత్వం ఏర్పడి సుమారు 15 మాసాలు పూర్తైన సందర్భంగా ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతి కార్యదర్శి దేవేందర్, కారోబార్ వేణుగోపాల్, ఆ గ్రామ కాంగ్రెసు పార్టీ సీనియర్ నాయకుడు మోహన్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, కత్తి రంజిత్ కుమార్, మాజి ఎంపిటిసి సభ్యుడు రాటం సాగర్, మాజి సర్పంచ్ జక్క చిన్న గంగారాం, అనంత రెడ్డి, బోజన్న, లక్ష్మన్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## మను శ్రీ కి న్యూ ఫ్రెండ్స్ యూత్ ఘన సన్మానం



**జనంవెలుగు, భీంగల్:** భీంగల్ పట్టణ కేంద్రనికి చెందిన పత్రి అలేఖ్య – మహేష్ పుత్రిక మను శ్రీ పట్టణ కేంద్రంలోని గంగా విద్యానికేతన్ హై స్కూల్ లో 3వ తరగతి విద్యానభ్యసిస్తూ మొన్న శివరాత్రికి హైదరాబాద్ లో బిర్ల మందిర్ లొని భాస్కర ఆడిటోరియం జరిగినటువంటి కలాకర్ తెలుగు టి.వీ శివరాత్రి మహా ఉత్సవ్ – 2025లో ఆదివారం జరిగినటువంటి ఉత్సవాల్లో భీంగల్ పట్టణ కేంద్రానికి చెందినటువంటి మనుశ్రీ కూచిపూడి, కథక్, ఆంధ్ర నాట్యం ఈ ముడు కలిపి శివమ్ అనే పాటపై తన అద్భుతమైన ప్రదర్శనని ప్రదర్శించి నిజామాబాద్ జిల్ల నుండి శివ నంది అవార్డ్ దక్కించుకున్నందుకు తనకి బుధవారం రోజు న్యూ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు శ్రీ గంగా విద్యానికేతన్ పాఠశాలకి ఆహ్వానించి తనకి శాలువా కప్పి, పూల వేసి, శివ నంది అవార్డ్ మరియు సర్టిఫికెట్ ని ప్రధానం చేసి తనకి అభినందనలు తెలిపినారు. రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని యుత్ అధ్యక్షులు రావుట్ల అరవింద్ తనని ప్రోత్సహించినారు. ఈ కార్యక్రమంలో గంగా విద్యానికేతన్ పాఠశాల కరస్పడెంట్ రాజు కుమార్ హెడ్ మాస్టర్ లక్ష్మి, న్యూ ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు రావుట్ల అరవింద్, సభ్యులు తమ్మళ్ల సతీష్, రాజేష్ లడ్డు, నగేష్, హరీష్, మను శ్రీ తల్లి పత్రి అలేఖ్య, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంగ్లీష్ అధ్యాపకులు సుదర్శన్, పాఠశాల విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.